# సంస్కారం

- యాసలపు సూర్యారావు

అర్ధరాత్రి రెండు గంటలు కావస్తోంది. అప్పుడే సెకండ్ షో సినిమా చూసి తిరిగివస్తోన్న ప్రతాప్ వాళ్ళింటిముందు గుమికూడిఉన్న జనాన్ని చూడగానే అతనిమనసులో అలోచనాప్రకం అనలు అధికం కాసాగాయి. దానికితోడు తనకే తెలియని ఆందోళనలు అంతరాంతరాల్లో మరింత అధికం కాసాగాయి

ఇల్లు దగ్గరవుతున్న కొలది అక్కడచేరిన జనంగోల మరింత అధికంగావినబడసాగింది. ప్రతాప్కి గతంలో జరిగిన ఏవేవోసంఘటనలు తన కళ్ళముందు కదలాడసాగాయి. ఇల్లు దగ్గరవుతున్న కొలది ఆతని కాళ్ళు ముందుకుసాగటములేదు. అసలక్కడ ఏమిజరిగి ఉంటుందో ఒక పట్టాన అర్థం కాక అయోమయంగా ఉంది అతనిపరిస్థితి

పోనీ తనింటిలో కాదు అనుకుందామంటే-- అక్కడకిదగ్గర్లో తనఇల్లు తప్పవేరే ఇళ్ళు లేవు మరి ఏమయిఉంటుంది? అని ఆలోచిస్తూ వస్తున్న ప్రతాప్ని హఠాత్తుగా ఇద్దరు యువకులు వచ్చి చెరో చెయ్యిపట్టుకున్నారు.

ప్రతాప్ ఒక్కసారిగా తుళ్ళిపడి వాళ్ళిద్దరివైపు చూసి "ఒరే సురేష్ ... విశ్వం మీరా!" అన్నాడుఆశ్చర్యంగా. అవును మే మేరా. ఇలారా మాటకూడా మాట్లాడకుండా అనివాళ్ళు గబగబా ప్రతాప్ చెయ్యిపట్టుకుని వాళ్ళింటిలోన్న రూంలోకి తీసికెళ్ళారు.

"ఒరేయ్ ఏంజరిగిందిరా మా

"ఇంటిచుట్టూ ఆజనం ఏమిటిరా" అడిగాడు ఆత్రంగా ప్రతాప్

"ముందు ఈమంచినీళ్ళు తీసుకోరా" అని గ్లాసుతో మంచినీళ్ళు ఇచ్చాడు విశ్వం ప్రతాప్‌కి

మంచినీళ్ళు తాగిన తరువాత కాస్త స్థిమితపడి ఏంజరిగిందిరా? అడిగాడు మరల ప్రతాప్

"ఏంజరిగిందా- నీ కొంపమునిగిందిరా- నీ భార్యకిరసనాయిలు పోసుకుని అంటించుకుని పూర్తిగా కాలిబుడిదయ్యింది" అన్నాడు విశ్వం ఆవేదనగా ఆవేశంగా

ఆమాటవినగానే ప్రతాప్ మనసులో కల్లోలం ప్రారంభమై "నా శాంత కాలిపోయిందా" అని కేక పెటి వెళ్ళబోయాడు బయటకి.

"ఆగు- ఇప్పుడుగాని నువ్వు అక్కడ కనిపించావంటే అక్కడున్న జనమంతా నిన్ను కాల్చి బూడిదచేస్తారు. వాళ్ళు నీమీద అంతఆవేశంగా ఉన్నారు.

"నీభార్య ఆత్మహత్య చేసుకుందని మేమంటున్నాం కాని వాళ్ళేమంటున్నారో తెలుసా? నువ్వూ మీ అమ్మనాన్న కూడబలుక్కుని ప్లాను ప్రకారం వాళ్ళిద్దరూ పెళ్ళికని ఊరికి వెళ్ళిపోయిన భార్యని కిరసనాయిలుపోసి అంటించి చంపేసి తెలివిగా తప్పించుకుని నీకుపురమాయించారని ఆప్రకారంగా నేనువ్వు నీభార్యని కిరసనాయిలుపోసి తగలబెట్టావని వాళ్ళంతా ముక్తకంఠంతో చెప్పుకుంటున్నారు మేము అదంతా విన్న తర్వాతే నిన్నెలాగైనా వాళ్ళబారినుండి రక్షించాలని నీకోసం ఇలాదారిలో కాశాం-- తెలిసిందా" అన్నాడు సురేష్

"ఒరేయ్ అయితే- నాపరిస్థితి ఏమిటిరా?" అని కళ్ళనీళ్ళు తెచ్చుకున్నాడు ప్రతాప్

"జరగవలసినదంతా జరిగి ఎవరూ ఏమీ చెయ్యగలిగింది లేదు. ఈ కాసేపు ఇక్కడే తల దాచుకుని తెల్లవారకుండా పోలీసుస్టేషన్‌కు వెళ్ళిరిపోర్టు ఇవ్వటమే మార్గం" అన్నాడు విశ్వం

అమ్మో! పోలీసు స్టేషన్‌కే? అన్నాడు వణికిపోతూ ప్రతాప్

"అవును వెళ్ళాలి తప్పదు. అక్కడ జరిగింది ఏమిటనుకుంటున్నావ్? ఆకేసు క్రిమినల్‌లో వస్తుంది. ఈమధ్య ప్రభుత్వం కూడా వరకట్న మరణాలకు కారకులపై కఠినచర్యలు తీసుకోవా

లని చట్టాన్నికూడా సవరించింది అలాంటి వాళ్ళకు 'బెయిల్' కూడా ఇవ్వరాదని సుప్రీంకోర్టు కూడా చెప్పటం జరిగింది అందు కనీ ఆవిషయంలో మేముకూడా నీకు సహకరించినట్లు తెలిస్తే నీతో పాటు మాకు కూడ శిక్షఖాయం– నువ్వుపోలీసుసేషన్‌కి వెళ్ళిలొంగి పోతే శిక్షతోటే సరిపోతది కాదు కుదరదని ఆజనం దగ్గరకి వెళ్ళా వంటేనిన్ను బలంవతనచం పేస్తారు వాళ్ళుఅన్నాడు సురేష్ ప్రతాప్ కి పరిస్థితులను విపులంగా వ్యక్తీక రిస్తా

ఇదంతా విన్న ప్రతాప్‌కు పిచ్చెక్కినట్లయింది. "ఏరా ప్రతాప్! నీతల్లిదండ్రులకు బుద్ధి లేకపోతే నీకుబుద్ధిలేదురా — పెండ్లయి సంవత్సరం కావోస్తోంది కదా! నీభార్య నీఇంటిలో ఏ రోజయినా సుఖంగా బ్రతికిందిరా ముప్పయివేలు కట్నం తెచ్చిందా పదారువేలు ఖరీదుచేసే నగలు తెచ్చిందా నీకు ఒక స్కూటర్ కూడా ఇచ్చారా? దానినికూడా మీరే అమ్మేసుకున్నారా ఇంకా ఆవిడ అమ్మగారింటిదగ్గర నుంచి ఆస్తి తీసుకురమ్మని వేధిస్తే నీతల్లి బంధువులనుగాని ఎదిరించి మాట్లాడిందా? పోనీ మీకుటుంబం పరువుతీసే ఏచిన్న తప్పైన్నా చేసిందా ఆమెకు అందంతక్కువ? ఏంతక్కువని ఆపిల్లని అలా చిత్రహింసలు పెట్టారా మీరు అఖరికి

## బీ ఎలర్ట్

చేస్తున్నావెన్నో పనులు–
అన్నీ ఒప్పుల కుప్పలు
అని సరిపెట్టుకున్నా:
పైవాడి కంప్యూటర్‌లోకి
ఎక్కుతున్నాయ్
చేసిన "ఆ" మకతిక పనులు!
ఎక్కుపెట్టిఉన్నదో
విషపు బాణం!
గురి తప్పనిది
తప్పించుకోలేనిది
బీ ఎలర్ట్
ఇప్పటికైనా—
తెలిసిచేసినవి ఒదిలేసి—
"చేసేవి"
బుద్ధిదగ్గరుంచుకుని చేసుకో
అప్పుడే సేఫవుతావ్;
లేదా
పతనమే!

—యు. చిట్టిబాబు

ఎక్కడనుంచి తెస్తుందిరా. నువ్వు చెప్పరా నీభార్య నిన్నుగాని మేంకూడా చెప్పేవాళ్ళమె ... ఒరేయ్ నీభార్య చాలామంచిది ఆవిడను బాధలు పెట్టడం మంచిది కాదురా అని పాడుకట్నంకోసం అనురాగవతిఅయిన భార్యని వేధించటం అన్యాయం అని ఎన్నిసార్లు చెపలేదురా నీకు. దుర్మార్గుడా! నువ్వు మనిషివి కాదురా నీఅమ్మ, నాన్న, నువ్వుకూడా రాక్షసులురా. మీకు కావలసినది డబ్బురా డబ్బు-- డబ్బంటే మీకు ప్రేమ. అభిమానం, ఆప్యాయతా ఇవేవీ అక్కర లేదురా ఆపాపిష్టిడబ్బుకోసం ఎంతనీచానికయినా వెనుకాడరురా మీరు- ఇప్పుడు కాలి- బూడిదైపోయిన ఆమంచి మనిషి నీకు మళ్ళీ కావాలంటే వస్తుందా? చెప్పరా చెప్పు అన్నాడు ఎరుపెక్కిన కళ్ళతో ఆవేశంగా ఊగిపోతూ ఉగ్రమూర్తిలా విశ్వం

ప్రతాప్ నోటమాట పెగలటం లేదు నిశ్చేష్టుడయి ఉండిపోయాడు. అతని కళ్ళలలో వెర్రి చూపులు కనిపిస్తున్నాయి.

రేపు కోర్టు నీకూ నీ తల్లిదండ్రులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిసే అప్పుడు మీరు నానాగడ్డి తిని సంపాదించే ఈ డబ్బు మిమ్మ రక్షిస్తుందని మీ నమ్మకం ఒరేయ్! ఎంత డబ్బున్నా ప్రజల సహకారం లేకపోతే అదినిన్నా మీకుటుంబాన్నా రక్షించదురా. ఏదీ నువ్వుగాని నీ తల్లి దండ్రులుగాని ఇప్పుడు అక్కడ గుమికూడివున్న జనం దగ్గరకు వెళ్ళి బతికి బయట పడండి చూద్దాం: పడలేరు ఎందుకో తెలుసా? మీ దుర్మార్గం వాళ్ళకు మేలుకొలిపింది. అన్నాడు సురేష్ ఆపుకోలేని ఆవేశంతోటీ ఆ కోపంతోటి

ప్రతాప్ శోకతప్త హృదయుడై ఒరేయ్ విశ్వం- సురేష్ నన్ను మాటలతో చంపేయకండిరా నన్ను రక్షించండిరా. నా ప్రాణాలను కాపాడండిరా అని ఇద్దరి కాళ్ళపై పడి గుండెలవిసేలా ఏడ్చాడు.

ఒరేయ్ చేతులుకాలిన తరువాత ఆకులు పట్టుకుని ప్రయోజనం లేదురా పద మేం దగ్గరుంటాం చివరిసారిగా నీభార్యశవాన్ని చూద్దువుగాని అని సురేష్ విశ్వంలు ఇద్దరూ ప్రతాప్ చేరో చెయ్యి

పట్టుకుని ప్రతాప్ ఇంటికి తీసుకు వెళ్ళారు.

ప్రతాప్‌ను చూసినజనం రెచ్చిపోయి కేకలువెయ్యడం మొదలుపెట్టారు. విశ్వంసురేష్‌లుజనాన్ని శాంతిపర్చేవిధంగా చెప్పిఒప్పించి ప్రతాప్‌ని కిటికీ దగ్గరకు తీసికెళ్ళి కాలిపోయిన బూడిదవ్వడానికి సిద్ధంగా ఉండిపొగలు వస్తున్న శవాన్ని కిటికీ నుంచి చూసిన ప్రతాప్‌కివెంటనే సెంట్రల్ జైలులో తనని తనతల్లిదండ్రులకు దూరం తీస్తున్న దృశ్యం మనసులో కదలాడసాగింది.

ప్రతాప్ ఒంటినిండా ముచ్చెమట్లు పట్టాయి. కళ్ళనిండాచీకట్లు కమ్ముకున్నాయి. పూర్తిగా మైకంలో పడ్డ ప్రతాప్ కిటికీ ఊచలు పట్టుకుని అలాగే నేలకు ఒరిగిపోయాడు. విశ్వం సురేష్‌లిద్దరూ ప్రతాప్‌ని పైకి లేపి అదే ఇంటిలో వేరేగదిలో చేర్చారు అక్కడ నుండీ తీసి కెళ్ళి

కొద్దిసేపటికి ప్రతాప్ మైకం నుంచి తేరుకున్నాడు-మంచినీళ్ళు పట్టిపరిచర్యలు చేసిన అనంతరం ప్రతాఫ్ చుట్టూమూగినజనంకేసి అయోమయంగాచూశాడు సుడులు తిరుగుతున్న కళ్ళతో

ఒరేయ్ ప్రతాప్! కళ్ళు తుడుచుకుని ఇటుచూడరా ఎవరొచ్చారో అన్నాడు విశ్వం. ప్రతాప్ తనకళ్ళను తుడుచుకుని తేరిపారచూశాడు. ఎదురుగా తనకళ్ళను తానే నమ్మలేకపోయాడు. తన మనసుకు కమ్ముకున్న ఆందోళనామబ్బు తెరలు పటాపంచలైనాయి.

## మార్పు

ఒకడు బడుగువాడు
మరొకడు వెనుకబడినవాడు
ఒకడు నవ్వేవేళ
తెవేరొకడు ఏడ్చేహే
ఎక్కడివీ కులాలు
ఎందులకీ పరిగణలు
అసమానత్వానికి
ఇవియే నిదర్శనాలు.
కులకుచ్చును కూల్చేవాడు
మతంమత్తును మాడ్చేవాడు
మాటల హోరుమాని
చేతలజోరు పూని
రాజ్యాంగాన్ని మార్చేవాడు
రిజర్వేషన్లు తీసేవాడు
వస్తాడావాడు-చేస్తాడా ఈమార్పు!

వి. ఉదయభాస్కరమూర్తి

"శారదా నువ్వా!" అన్నాడు ఆశ్చర్యంగా ప్రతాప్.

"అవునురా నీభార్య శారదే! బ్రతికేఉంది" అన్నారు సురేష్ నిశ్వాంలు నవ్వుముఖంతో.

ఇదంతా మేమే చేశాంరా- నీకళ్ళు తెరిపించాలని ఆవిడ జీవితాన్ని నీబ్రతుకును నిలబెట్టాలని ఆడిన చిన్న నాటకం- ఒరేయ్ ప్రతాప్! ఒక్కటిమాత్రం నిజం రా! నీకూ మాకూ ఉన్న స్నేహంతో ఆమెకు మాపై ఏర్పడ్డ సదాభిప్రాయాన్ని పురస్కరించుకుని నీకోసమని ఓరోజు మీ ఇంటికి వెళ్ళిన మా ఇద్దరికి నువ్వు లేని కారణంగా ధైర్యంచేసి నీభార్య నీతల్లిదండ్రులు నువ్వూ కలసి తనని చిత్రహింసలు పెడతున్నారని- ఏదో ఓరోజున మీ రాక్షసానికి మీ చేతుల్లో తాను గాని లేకపోతే తనే ఆత్మహత్య చేసుకుని చావటం గాని ఖాయమని మాతో చెప్పి విలపించింది. అప్పటికే ఆవిడను మీరు పెడుతున్న బాధలు గురించి తెలిసిన మేము ఆవిడను ఎలాగైనా సరే మీ రాక్షసత్వం నుంచి రక్షించి మీకు తగిన గుణపాఠం చెపాలన్ని ఓదృఢ నిర్ణయాని కొచ్చాం. అందుకనే రోడ్డు వారగా ఉన్న మీ గదిలో బెడ్ రూం బల్బు మాత్రమె వేసి ఉంచిమనిషి కాలుతున్నట్లుగా ఉండేవిధంగా తలుపు తోసుకుని లోనికిఎవరూ వెళ్ళకుండా తలుపులు గడులు లోపలే పడేవిధంగాచూశాం. పొగమంట కూడా వచ్చేలా ఏర్పాటుచేశాం. ఆతరువాత వీధిలో వాళ్ళందరికి మేమే కేకలు వేసిపిలిచాం. అప్పుడు జనం అందరూవచ్చారు. కిటికీలో నుంచిచూసిన వాళ్ళందరికి అది నిజమేనని నమ్మారు. కొందరు తలుపులు బ్రద్దలు కొట్టిలోనికి వెళ్ళడానికి ప్రయత్నించారు. కాని మేమువాళ్ళని తెలివిగా "అంతా అయిపోయింది. ఇప్పుడు మనం తలుపులుతీయడం అనవసరం పోలీసులు రంగంలోకి దిగారంటే మనలను అడుగుతారు. ఏ పరిస్థితిలలో ఉంచగా తలుపులు తీశారని. చనిపోయాక తీశామంటే ఎందుకు తీశారంటారు. బ్రతికుండగానే తీశాం అంటే హాస్పిటల్ కి ఎందుకు తీసుకెళ్ళలేదంటారు. వాళ్ళకి తోచిన నానా గాలి పోగుచేసి మనల్ని ఇరకాటంలో

పెడతారు. మనం అనే సరికి జనంలో వాళ్ళలో వాళ్ళే గుసగుసలాడుకుని తలుపులు తీసే ప్రయత్నాన్ని విరమించుకున్నారు

ఇదిరా జరిగిన కథ. ఇకనైనా నువ్వు బుద్ధి తెచ్చుకుని డబ్బును ప్రేమించటం మానేసి మనుషుల్ని ప్రేమించటం నేర్చుకోరా! నీతో పాటే కష్టాలలో సుఖాలలోనూ సగభాగం పాలుపంచుకోవాలని వచ్చిన ఉత్తమురాలైన భార్యను పనిమనిషికంటే హీనంగా చూస్తావా? ఒరేయ్ ప్రతాప్ భార్యాభర్తలు మధ్య ఉండవలసిన సంబంధం దానికి యజమానికీ మధ్య ఉండే సంబంధం కాదురా ఉండవలసినది తల్లికి బిడ్డకూ మధ్య ఉండే అనురాగం, ఆప్యాయతాను బంధాలు పెనవేసుకుసాగాలిరా భార్యాభర్తల సంబంధం. అప్పుడే ఆ సంసారంలో ఆనందాలు వెల్లివిరుస్తాయి. ఆప్యాయతా జల్లులు కురుస్తాయి. తెలిసిందా? అటు చూడు వాళ్ళని తన చుట్టూ ఉన్న జనం కేసి చూపించి "నిన్ను చంపేద్దామని వచ్చిన వీళ్ళలో చాలామంది నీలాగా నీ తల్లిదండ్రుల్లాగా కట్నం కోసం భార్యల్ని, కోడళ్ళని వేధించేవాళ్ళు లేకపోరు. నీకు లాగే వాళ్ళలో కూడా మార్పు తీసుకొస్తేమాకు అంతకంటె కావల్సినదేమీ లేదు. ఇకపై నీ భార్యని నీవు అనురాగంతో చూసుకో" అన్నాడు సురేష్,

ప్రతాప్ కళ్ళలో కాంతిపుంజుకుంది, ఆనందం వెల్లివిరిసింది. శారద ఆనందానికి అవధులు లేవు

"ఒరేయ్ సురేష్-విశ్వం మా భార్యాభర్తలిద్దరం మీకు జీవితాంతం ఋణపడి ఉంటాం నా భార్యను నేను పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను, ఇలాంటి నికృష్టమైన పనులు ఇంకెప్పుడూ చెయ్యను నా తల్లిదండ్రులను చేయనివ్వను" అని సురేష్ విశ్వాల కాళ్ళపై పడ్డాడు ప్రతాప్

శారద నేత్రాలలో ఆనందాశ్రువులు నిండాయి.

★